**ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానములో**

**అమరావతి**

9 ఫిబ్రవరి-2023

అధ్యక్షత: జస్టిస్ బీ ఎస్ భానుమతి

నేర విభాగం అర్జీ సంఖ్య : 712/2023

రాజ్ గణేష్ రమేష్ కుమార్ .... అర్జీదారు

వర్సెస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ..... ప్రతివాది

ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరిలోని దిశ పోలీస్ స్టేషన్ యొక్క నేరము సంఖ్య 86/2022 లో సెక్షన్ 498 ఎ ఐపిసి మురియు సెక్షన్స్ 3 మరియు 4, వరకట్న నిరోధక చట్టం, నేరాల కింద శిక్షార్హమైన నేరాలకు సంబంధించి నమోదైన నేరంలోని అర్జీదారులు/ ఏ 1 నుంచి ఏ 3, భారత నేర పరిశోధన స్మృతి, 1973 (సీఆర్ పిసి)లోని విభాగం 438 కింద ముందస్తు బెయిల్ కోసం ఈ ధరఖాస్తును ధాఖలు చేసి ఉన్నారు.

1. అర్జీదారుల వాదన ఏమిటంటే, మొదటి అర్జీదారుడు చెన్నైలోని ఐదవ అదనపు కుటుంబ న్యాయస్థానంలో హెచ్ ఎమ్ ఓ పి సంఖ్య 5305/2022 ను విడాకుల మంజూరి కోసం ధాఖలు చేసిన పిదప, దానికి ప్రతిగా ఎఫ్ ఐ ఆర్ లోని వాస్తవ ఫిర్యాదుదారు ఈ కేసులో చేసిన ఆరోపణలాంటి ఆరోపణలతో చెన్నైలోని టీ నగర్ కు చెందిన మహిళా పోలీసు స్టేషన్ ను సంప్రదిస్తే, సదరు పోలీసు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా, ఆమె ప్రోద్భలంతో సదరు ఫిర్యాదుపై ప్రస్తుత అర్జీదారులను ఆ పోలీస్ స్టేషన్ కు ది. 2-12-2022 న రమ్మని పిలిచారు. కానీ వారు అందుబాటులో లేకపోవడం వల్ల సదరు పోలీసులు శ్రీ దినేష్ మరియు పద్మనాభంలను విచారణ పేరుతో పిలిచి వారిని ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ అన్యాయంగా పోలీస్ స్టేషన్ లో నిర్భంధించారు. అంతేకాక అర్జీదారులను వారి ముందు ప్రవేశపెట్టినప్పుడు

మాత్రమే వారిని విడుదల చేస్తామని డిమాండ్ చేశారు. అందువల్ల అటువంటి పరిస్థితుల్లో ప్రస్తుత అర్జీదారులు మద్రాసు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో క్రిమినల్ పిటీషన్ నెంబర్ : 30294/2022 ద్వారా ముందుస్తు బెయిల్ అర్జీను ధాఖలు చేశారు. ది. 8-12-2022 నాటి ఉత్తర్వుల ద్వారా సదరు న్యాయస్థానం, అర్జీదారులకు సెక్షన్ 41 ఎ సీఆర్ పీసి క్రింద నోటీసులు ఇవ్వాలని పోలీసులను ఆదేశించారు. అంతేకాకుండా సదరు ఫిర్యాది అర్జీలో ప్రాథమిక నేరాభియోగ ఆరోపణలు ఉన్నట్లయితే ఎఫ్ ఐ ఆర్ ను నమోదు చేయాలని, లేకపోతే రెండు వారాల లోపు సదరు కోర్టు ఉత్తర్వులు అందిన రెండు వారాల లోపు సదరు కేసును మూసి వేయాలని పేర్కొన్నారు.

2. అర్జీదారులు ఇంకా ఏమి పేర్కొన్నారంటే, ఆ ఉత్తర్వులు అందిన వెంటనే ఐదు రోజుల లోపు ఈ కేసులోని పోలీసులు మొదటి అర్జీదారుడ్ని ఫోనులో అతనిపై కేసు నమోదు చేశామని, అతనిని అతని తల్లిదండ్రులను పోలీసు స్టేషన్ ముందు హాజరు అవ్వాలని పిలిచారు.

3. అర్జీదారులు ఇంకా ఏమి తెలిపారంటే, ఎఫ్ ఐ ఆర్ లోని వాస్తవమైన ఫిర్యాదుదారు నెల్లూరిలోని ఆరవ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో సీఆర్ పిసి లోని విభాగం 125 కింద ఎమ్ సి నెం : 3 ఆఫ్ 2023 ధాఖలు చేశారని, సదరు వాజ్యము ది. 2-2-2023 న విచారణకు వస్తున్నదని తెలిపారు.

4. వారు, ఎఫ్ ఐ ఆర్ లోని వాస్తవమైన ఫిర్యాదుదారు గతంలో చెన్నైలోని టీ నగర్ మహిళా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఇంకా పెండింగ్ లోనే ఉన్నదనియు, సదరు వివాదం, కేవలం వివాహ వివాదాలకు సంబంధించినది అయినప్పటికీ ఆమె పోలీసులను ప్రలోభపెట్టి తమను వేదిస్తున్నదని పేర్కొన్నారు.

5. అర్జీదారుల న్యాయవాది శ్రీ వి సాయికుమార్ తరపున న్యాయవాది కుమారి పి సాయి సనూత, వాదనలు వినిపిస్తూ అర్జీదారులకు ముందస్తు బెయిల్ పై విడుదల చేయాలని కోరారు.

6. గౌరవ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్, రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలను వినిపిస్తూ, ఈ అర్జీ లోని అభ్యర్ధనను వ్యతిరేకించారు. కావాలంటే అర్జీదారులు సీఆర్ పిసి లోని సెక్షన్ 41 ఎ కింద లబ్ది పొందవచ్చన్నారు.

7. ఈ వాజ్యములోని అందుబాటులో ఉన్న విషయాలను పరిశీలిస్తే, ప్రస్తుత అర్జీదారులు వేరొక పోలీస్ స్టేషన్ లో వివాదాల వివాద పరిష్కార చర్చల కోసం హాజరై ఉండవచ్చు. కానీ వారిపై ఎటువంటి కేసు నమోదు చేయలేదు. అందువల్ల

ప్రస్తుత కేసునకు సంబంధించి కొన్ని నేరారోపణలు, నమోదు చేసిన కేసులో సిఆర్ పిసి లోని సెక్షన్ 41 ఎ క్రిందకు వస్తుంన్నందు, వల్ల పోలీసులకు దానిని అనుసరించమని ఆదేశాలు ఇవ్వవచ్చు. కావున వారిని అక్రమంగా నిర్భందించే అవకాశం లేదు. అందువల్ల, ముందస్తు బెయిల్ జారీ చేయాల్సిన ఆవశ్యకత లేదు.

8. కాబట్టి, పోలీసులు సీఆర్ పిసి లోని సెక్షన్ 41 ఎ ప్రకారం గౌరవ సుప్రీంకోర్టు వారు అర్నేష్ కుమార్ వెర్సస్ స్టేట్ ఆఫ్ బీహార్ [(2014)8-ఎస్ సీసీ , 273] లో ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించాలని ఆదేశిస్తూ ఈ అర్జీని పరిష్కరిస్తూ ఆదేశాలు జారీ చేయడమైనది.

పై ఆదేశాలకు ప్రతిగా ఇంకా ఏమైనా ఈ క్రిమినల్ పిటీషన్ కు సంబంధించి అర్జీలు ఏమైనా ఉంటే అవి ముగించి వేయడమైనది.

జస్టిస్ బి ఎస్ భానుమతి